## కార్మికుల గొంతుక 'టీబీజీకేఎస్'

**కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**



నినాదాలు చేస్తున్న చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 23: సింగరేణి కార్మికుల గొంతుక తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) అని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలోనే కార్మికుల పక్షాన అలుపెరుగని ఉద్యమాలు చేసిన చరిత్ర ఉన్నదని, సుమారు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే జంప్ జిలానీలను నమ్మవద్దన్నారు. సమావేశంలో కార్పొరేట్ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**ఏరియా వర్క్‌షాపులో ప్రచారం..**

సింగరేణి యూనియన్ ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీబీజీకేఎస్ కార్పొరేట్ ఇన్‌చార్జ్ మోరె రమేష్‌కుమార్ కార్మికులను కోరారు. ఈ మేరకు శనివారం సెంట్రల్ వర్క్‌షాపులో ప్రచారం నిర్వహించారు. కనుకుంట్ల శ్రీనివాస్, అశోక్, వెంకట్, కరాటే శ్రీనివాస్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న పీవో

భద్రాచలం, డిసెంబర్ 23: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లోని పదోతరగతి విద్యార్థులకు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యేందుకు ఆ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా, ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ శనివారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య పాల్గొన్నారు.

## ఐదోతరగతిలో ప్రవేశానికి 11న పరీక్ష

భద్రాచలం, డిసెంబర్ 23: గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. అన్ని సామాజిక తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రవేశ పరీక్ష పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. జనవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్, గురుకుల ఆర్‌సీవో టీవీ రాజ్, గిరిజన గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్ పాల్గొన్నారు.

## కిరీటం బహూకరణ

భద్రాచలం, డిసెంబర్ 23: పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణ పరమాత్మకు వెండి కిరీటాన్ని హైదరాబాద్‌కు చెందిన వెంకట నాగదీప్తి దంపతులు శనివారం బహూకరించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా రూ.60వేల విలువైన 800 గ్రాముల వెండితో ఈ కిరీటాన్ని చేయించినట్లు చెప్పారు.


**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **అశ్వారావుపేట బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కొండపల్లి ప్రసాద్**, S/o : కొండపల్లి వెంకటనర్సయ్య(లేటు) **వయస్సు** : 44సం||లు, **వృత్తి:** కూలీ, **నివాసం** : ఇ.నెం. 2-1-125, పాత పాల్వంచ, హనుమాన్ టెంపుల్ దగ్గర, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ, మండలం, పాల్వంచ మునిసిపల్ పరిధిలో చేరిన పాత పాల్వంచ near హనుమాన్ టెంపుల్ నందు నేను నీకు దఖలు పరిచిన ఇంటి నెంబరు. 2-1-125 దాఖలా సిమెంట్ రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలముతో సహా గల దాని మొత్తం వైశాల్యం : 139.75 చ||గ||=116.84 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 4394/2018** సిమెంట్ రేకుల కప్పుతో కూడిన ఇల్లు కట్టుబడి 634.25 చ||అ||, సిమెంట్ రేకుల కప్పుతో కూడిన ల్యాట్రిన్ బాత్‌రూం కట్టుబడి 30.00 చ||అ|| సదరు ఆస్తికి హద్దులు : **తూర్పు:** కొండపల్లి రమణమూర్తి గారి ఇల్లు, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : 10 అడుగుల వెడల్పు గల కామన్ ప్యాసెజ్ తదుపరి సోములపల్లి పుల్లయ్య గారి ఇల్లు. **దక్షిణము** : జంపాల బాబురావు గారి ఇల్లు.

**పలివెల గణేష్ బాబు**
**అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278**

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that **Guguloth Haribhajan Singh,** S/o. Guguloth Haridas, 69 years, **occ:** Business, R/o Gandhinagar, Palvoncha town and Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against his property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**SHEDULE OF THE PROPERTY**

House site of an of 134.16 Sq. yards or 112-77 Sq. Meters, in Sy.No. 444/17 and 444/18 situated at Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, Joint SRO Kothagudem limits, bounded by: **EAST :** House site of Banoth Sriram. **WEST :** House site of Guguloth Satypal Singh. **NORTH:** 30 feet width Road. **SOUTH:** R & B Road

**P.GANESH BABU**
ADVOCATE, KOTHAGUDEM.
CELL : 9849246278
Khammam
Dt:22-12-2023

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కొత్తగూడెం బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బేస ఆనందరావు,** S/o : **బేస సుబ్బారావు, వయస్సు** : 53 సం||లు, వృత్తి : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 3-1-129/2, విద్యానగర్ కాలనీ, చుంచుపల్లి గ్రామ పంచాయితీ, కొత్తగూడెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, జిల్లా, ఖమ్మం కొత్తగూడెం మండలం, కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో చేరిన, కొత్తగూడెం పట్టణ బాబుక్యాంపు యందు గల సర్వే నెం. 141నకు చెందినది, నేను మీకు విక్రయించిన ఇ.నెం. 11-3-17/2/A దాఖలా సిమెంటు రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం 86.60 చ||గ|| / 72.40 చ||మీ||, సిమెంటు రేకుల కప్పుతో కూడిన ఇల్లు కట్టుబడి 80 చ||అ||, **డాక్యుమెంట్ నెం. 5060/2015** గల ఆస్తికి స్థలమునకు సరిహద్దులు : **తూర్పు:** దార సులోచన గారి బిల్డింగ్, ఇ.నెం. 11-3-16/3, **పడమర** : మున్సిపల్ రోడ్డు (గల్లి రోడ్డు), **ఉత్తరం** : సాహితి గారి ఇల్లు, **దక్షిణం** : మున్సిపల్ రోడ్డు.

**పలివెల గణేష్ బాబు,** అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**
Classifieds

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-AII

**CHANGE OF NAME**

★ I, **SHAIK IBRAHIM** CHANGED MY NAME AS **MOHAMMAD IBRAHIM,** S/o. MOHAMMAD HUSSAIN, R/o. H.No. 2-2-53, BUDIDAGADDA BASTHI, KOTHAGUDEM, PIN-507117, B.K.DIST. KMM

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం**

మన రాష్ట్రం మన పత్రిక
**నమస్తే తెలంగాణ**



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616


# భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

**జిల్లాలోని ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం జిల్లాలోని ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.. భక్తిపారవశ్యంతో భక్తులు తమ ఇష్ట దైవాన్ని దర్శించుకున్నారు.. వైష్ణవాలయాల్లో స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. – నమస్తే నెట్‌వర్క్



పాల్వంచ రూరల్: పూజల్లో డిప్యూటీ సీఎం భట్టి సతీమణి నందిని



పాల్వంచ : శ్రీరామాలయ భజన మందిరంలో



చండ్రుగొండ: వేణుగోపాల స్వామి ఆలయంలో..



అన్నపురెడ్డిపల్లి: ఉత్తర ద్వారంలో స్వామివారి దర్శనం



జూలూరుపాడు: పడమట నర్సింహాపురంలో:



చుంచుపల్లిలో..



అశ్వారావుపేట రూరల్: సత్యనారాయణస్వామి వ్రతంలో భక్తులు



అశ్వారావుపేట టౌన్‌లో..



దుమ్ముగూడెంలో..



దుమ్ముగూడెం: దాసాంజనేయస్వామి ఆలయంలో

## హైహే సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

టేకులపల్లి, డిసెంబర్ 23: టేకులపల్లిలోని బోడు రోడ్డు సెంటర్‌లో ఎన్‌ఎస్-930పి విస్తరణతో తీవ్రంగా నష్టపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వారు శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం ఇచ్చారు. ప్రజాప్రతినిధులు-నాయకులు జాలాది అప్పారావు, గుడిపుడి కృష్ణార్జునరావు, బోడ మంగీలాల్ నాయక్, మోకాళ్ల పోశాలు, ఇస్లావత్ రెడ్యానాయక్, గడ్డం మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు సన్మానం

టేకులపల్లి, డిసెంబర్ 23: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు శనివారం కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. బానోత్ ఆల్యానాయక్, నల్లమాస్ రాజన్న, గుడిపూడి మోహన్‌రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదినారాయణ దంపతుల పూజలు



ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

చండ్రుగొండ, డిసెంబర్ 23: మండలంలోని మద్దుకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానాన్ని ప్రారంభించారు.

## గొత్తికోయల గ్రామంలో వైద్య శిబిరం

చండ్రుగొండ, డిసెంబర్ 23: మండలంలోని బెండాలపాడు శివారు అటవీ ప్రాంతంలోగల గొత్తికోయల గ్రామంలో శనివారం వైద్య శిబిరాన్ని చండ్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ నిర్వహించారు. గొత్తికోయలకు దుప్పట్లు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రకాశ్ పాల్గొన్నారు.

## 30న లోక్ అదాలత్

కరకగూడెం, డిసెంబర్ 23: ఈ నెల 30న మణుగూరు కోర్టులో లోక్ అదాలత్ ఉంటుందని ఎస్సై రాజారామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలనుకున్న వారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

## వస్తువు కొనుగోలు రశీదు తప్పనిసరి

**అదనపు కలెక్టర్ రాంబాబు**



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 23 : వస్తువు కొనుగోలు చేసినప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా రశీదు పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలోని తన చాంబర్‌లో 37వ జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. వస్తువు వినియోగంలో ప్రతి ఒక్కరూ సమానులేనని, ప్రతి వస్తువు కొనుగోలుకు తప్పనిసరిగా రశీదు పొందాలన్నారు. రశీదు ఉన్నప్పుడే ప్రశ్నించగలుగుతామన్నారు. అంతేకాక ఇబ్బందులు ఉండవని, అవసరమైతే కేసు పెట్టవచ్చునన్నారు. డీఆర్‌వో రవీంద్రనాథ్, జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి, జిల్లా మేనేజర్ త్రినాథ్‌బాబు, తూనికలు కొలతల అధికారి మనోహర్, బాలు, రఘుమాచారి పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలి

మణుగూరు టౌన్, డిసెంబర్ 23: కార్మికులు తమ కష్టనష్టాల్లో తోడునీడగా నిలిచే టీబీజీకేఎస్‌ను గెలిపించాలని మణుగూరు ఏరియా ఉపాధ్యక్షుడు వూకంటి ప్రభాకర్‌రావు కోరారు. ఓసీ-2 గని పిట్ సెక్రటరీ అశోక్ అధ్యక్షతన శనివారం గేట్ మీటింగ్ జరిగింది. వూకంటి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ, కార్మికుల భవిష్యత్తును గుర్తింపు సంఘం ఎన్నికలు తేలుస్తాయన్నారు. కార్మికుల పక్షాన పోరాడుతున్న టీబీజీకేఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ పోగొట్టిన అనేక హక్కులను టీబీజీకేఎస్ తిరిగి సాధించిందన్నారు. కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, ఏరియా నాయకులు వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, ఎస్‌వీఎస్ఎన్ వర్మ, మునిగెల రమేష్, అశోక్, బుద్ద వెంకటేశ్వర్లు, కేవీ రమణ, కృష్ణ, హనుమంతరావు, భద్రయ్య, శ్రీనివాస్, కాంతారావు పాల్గొన్నారు.

**కొత్తగూడెం ఏరియాలో..**



ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

రామవరం, డిసెంబర్ 23 : గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. శనివారం 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ ఆధ్వర్యంలో వీకే 7 షాఫ్ట్, 5 షాఫ్ట్, జీకే వోసీ, వర్క్‌షాప్‌లో ప్రచారం చేస్తూ బాణం గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూసన వీరభద్రం, శ్రీనివాస్, గణేశ్, గడప రాజయ్య, కోటి, రఫీ, మైన్ రాజేంద్రప్రసాద్, సాగర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాలికల క్రికెట్ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం, డిసెంబర్ 23: జిల్లా పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల క్రికెట్ పోటీలను శనివారం స్థానిక గౌతమీనగర్ కాలనీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఉమ్మడి 10 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఈ క్రీడలు మంగళవారంతో ముగుస్తాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రికెట్‌లో బాగా రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. డీఈవో ఎం.వెంకటేశ్వరాచారి, భారజల కర్మాగారం జనరల్ మేనేజర్ జగ్గారావు, పాఠశాలల క్రీడల కార్యదర్శి కె.రామిరెడ్డి, డీఎస్‌డీవో పరంధామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 23: గడపగడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిరుపేద క్రైస్తవులకు ఆయన క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేయాల్సిన అవసరం ఉన్నదని, అందుకోసం తమవంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదావత్ శాంతి, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, మైనార్టీ ఈడీ సంజీవరావు, నాయకులు సాబీర్‌పాషా, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ప్రసాద్, ధర్మరాజు, వాసిరెడ్డి మురళి, కూసపాటి శ్రీను, మందా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

భద్రాచలం, డిసెంబర్ 23: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఉద్యోగార్థులకు ఆన్‌లైన్‌లో 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పీవో ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, జీడీ కానిస్టేబుల్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఎస్టీ అభ్యర్థులకు ఎస్టీ స్టడీ సర్కిల్ యూ ట్యూబ్ చానల్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. స్టడీ మెటీరియల్ కోసం www.itdabcm.comలో తెలిపిన వాట్సాప్ గ్రూప్‌లో చేరవచ్చని సూచించారు. తరగతులు ఈ నెల 29న ప్రారంభమై, ఫిబ్రవరి 18వ తేదీ వరకు ప్రతి రోజూ ఆరు గంటలపాటు కొనసాగుతాయని తెలిపారు. ఈ శిక్షణ.. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఆర్ఆర్‌బీ) పరీక్షల సిలబస్‌కు దగ్గరగా ఉన్నందున ఆ పరీక్షలు రాసేవారికి కూడా ఉపయోగపడుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు 63026 08905, 81061 41505 సెల్ నంబర్లలో కార్యాలయ పని వేళల్లో తెలుసుకోవచ్చని సూచించారు.

## వర్చువల్ మోడల్‌లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 23 : జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన (జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్) ఈ ఏడాది వర్చువల్ ఆన్‌లైన్ మోడ్ విధానంలో జరుగుతుందని, విద్యార్థులు తమ ఎగ్జిబిట్స్‌ను గూగుల్ ఫార్మాట్‌లో పూర్తి చేయాల్సి ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ అన్నారు. ఇప్పటికే విద్యార్థులు రూపొందించుకున్న ఎగ్జిబిట్స్ వీడియో, ఆడియో, ఫొటోల ద్వారా ప్రాజెక్టులను అప్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని, జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, అన్ని రకాల యాజమాన్యాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని డీఈవో తెలిపారు. మరింత సమాచారం కోసం జిల్లా సైన్స్ ఆఫీసర్ 9247296012 నంబర్‌కు కాల్‌చేసి సంప్రదించాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పాల్వంచ, డిసెంబర్ 23: పట్టణ పరిధిలోని గుడిపాడు వద్ద మొర్రేడువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను శనివారం పాల్వంచ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, రూరల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హచ్యా నాయక్ పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

## ఇల్లెందులో సింగరేణి వేడుకలు



ఇల్లెందు రూరల్, డిసెంబర్ 23: సింగరేణి ఆవిర్భావ వేడుకలు శనివారం స్థానిక సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో జరిగాయి. ఏరియా జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ... నూతన టెక్నాలజీతో సింగరేణి సంస్థ ముందుకు సాగుతున్నదని అన్నారు. స్టాల్స్‌ను ప్రారంభించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎస్వోటు జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, అధికారులు శ్రీనివాస్‌రావు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఏరియా జీఎం జాన్ ఆనంద్ దంపతులు

# ఊరూరా సెమీ క్రిస్మస్

**ఐడీవోసీలో కలెక్టర్ ప్రియాంక ఆల ఆధ్వర్యంలో..**

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 23 : ఐడీవోసీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్రీస్తు జన్మదిన రోజును క్రైస్తవులు సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. అభివృద్ధిలో జిల్లా ఆదర్శవంతంగా నిలవాలని, ప్రభువు ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, సీఈవో విద్యాలత, మైనార్టీ అధికారి సంజీవరావు, డీపీఆర్‌వో శ్రీనివాసరావు, ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య, ఉపాధి కల్పనాధికారి విజేత, డీఐవో సులోచనారాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, డీసీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**గ్రామాల్లో..**

జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం క్రీస్తు విశ్వాసకులు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు దైవ సందేశమిచ్చారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



ఇల్లెందులో ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో..



కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో..




పాల్వంచలో..



కొత్తగూడెం ఎడ్యుకేషన్: త్రివేణి పాఠశాలలో



అశ్వారావుపేటలో కానుకల పంపిణీ